ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 102 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 22 జులై 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



## దేశమంతటా ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

న్యూఢిల్లీ, జులై 21 (ప్రభాత ఉదయం): గురు పౌర్ణమి వేడుకలు దేశమంతటా ఘనంగా జరిగాయి. ఈ వేడుకల నేపథ్యంలో దేశంలోని ఆలయాలన్నీ భక్తులతో శోభిల్లాయి. భక్తులు భారీ సంఖ్యలో తరలివెళ్లి వివిధ రాష్ట్రాల్లోని నదీ తీరాల్లోగల పుష్కర ఘాట్‌లలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాల్లోని ఆలయాలకు ఉదయం నుంచే భక్తులు పోటెత్తారు. కాగా గురు పౌర్ణమి పర్వదినానికి ఒక ప్రత్యేకత ఉన్నది. ఇది ప్రతి ఒక్కరూ గురువులకు కృతజ్ఞత చెప్పుకునేందుకు జరుపుకునే పండుగ. సనాతన హైందవ ధర్మంలో తల్లి, తండ్రి తర్వాత స్థానం గురువుకే దక్కింది. పైగా ఈ సృష్టిలో మనిషి పుట్టినప్పటి నుంచి మరణించేదాకా ప్రతిక్షణం ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాడు. అందులో కొంత తల్లిదండ్రుల వద్ద నేర్చుకుంటే మిగిలినదంత గురువు దగ్గరే నేర్చుకుంటాడు. అందుకే గురువును.. 'గురు బ్రహ్మ.. గురు విష్ణు.. గురు దేవో మహేశ్వరః, గురు సాక్షాత్ పర బ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః' అని కీర్తిస్తారు.

# మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి



మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

అమ్మవారికి పట్టు వస్త్రాలు తీసుకు వెళుతున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్

అమ్మవారికి బోనం సమర్పించడానికి వెళ్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య

హైదరాబాద్,జూలై 21(ప్రభాత ఉదయం):సిఎం రేవంత్‌రెడ్డి సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు.తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు.ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు.అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. సికింద్రాబాద్‌లో ఉజ్జయిని మహంకాళి బోనాలు ఘనంగా సాగుతున్నాయి.ప్రముఖులు భారీగా హాజరవుతున్నారు.అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు.దీంతో ఆలయం వద్ద ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది.తెల్లవారుజామున అమ్మవారికి మహా హారతి, కుంకుమ,పుష్ప అర్చనలు నిర్వహించారు.అమ్మవారి బోనాల సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దంపతులు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకొని బోనం సమర్పించారు.ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..మన రాష్ట్రంలో కొన్ని వందల సంవత్సరాల నుంచి బోనాల పండగ సంప్రదాయం ఉందని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ వేడుక మనకు మాత్రమే ప్రత్యేకమన్నారు.దేశంలోని అన్నివర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు.



# గోదావరి ఉగ్రరూపం

### భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం
### మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
### ముంపు ప్రాంత ప్రజలకు అలర్ట్

తెలంగాణలో ఎడతెరపిలేని వర్షాలు కురుస్తున్నాయి. దీంతో.. రాష్ట్రంలోని ప్రాకెటులు జలకళను సంతరించుకున్నాయి. కాగా.. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో వస్తున్న వరదతో పాటు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరికి వరద ప్రవాహం పెరుగుతోంది. దీంతో.. భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. దీంతో.. అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అలర్ట్ చేశారు. ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు.



హైదరాబాద్, జులై 21 (ప్రభాత ఉదయం): తెలంగాణతో పాటు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరికి వరద ప్రవాహం పెరిగింది. దీంతో.. గోదావరి ఉగ్రరూపం దాల్చింది. భద్రాచలం దగ్గర గోదావరి నీటి మట్టం 43 అడుగులకు చేడంతో.. అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. దీంతో.. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరికలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భద్రాచలం స్నానఘట్టాల దగ్గర వరద నీరు క్రమక్రమంగా పెరుగుతోంది. కరకట్ట స్లూయిజ్‌ల దగ్గర పరిస్థితిని పరిశీలించి పట్టణ బ్యాక్ వాటర్‌తో పాటు గోదావరి వరద నీరు స్లూయిజ్‌ల ద్వారా లీకేజీ కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భద్రాచలం పట్టణంలోని కొత్త కాలనీ, సుభాష్ నగర్ కాలనీలలోకి గోదావరి వరద నీరు ముందుగా ..మిగతా 2లో

## పాతనగరంలో అంగరంగ వైభవంగా అమ్మవారి ఘటాల ఊరేగింపు



చార్మినార్,జూలై 21 (ప్రభాత ఉదయం) పాతబస్తిలో బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉత్సవాలలో భాగంగా భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర ఉత్సవాలు ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గాజుల అంజయ్య ఆధ్వర్యంలో పాతబస్తీలోని అమ్మవారి ఆలయాలలో ఘటాల ప్రతిష్ఠాపన మహోత్స వాలు అంగరంగ వైభవంగా సాగాయి.బాజా భజంత్రీలు,బ్యాండు మేళాలు,విచిత్ర వేషధారణలు,వివిధ ఆకృతులతో కూడిన భారీ శకటాలతో అర్ధరాత్రి వరకు వర్షం పడుతున్నా లెక్క చేయకుండా జనసాంద్రత నడుమ అమ్మవారి ఘటాల సామూహిక ఊరేగింపుకు పాతబస్తీ ప్రజలు,భక్తులు బ్రహ్మరథం పట్టారు.దారి పొడవునా ఏర్పాటు చేసిన స్వాగత వేదికల వద్ద అమ్మవారి ఘటాలకు పూలతో స్వాగతం పలుకుతూ,సాక పెడుతూ,మంగళ హారతులు పట్టారు.ముందుగా షాలిబండాలోని శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో పాతబస్తీకి చెందిన 22 ప్రధాన దేవాలయాలకు చెందిన అమ్మవారి ఘటాలకు ముందుగా ప్రత్యేక పూజలు చేశారు.లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి దేవాలయం,హరిబౌళి,రాంభక్షీబండాలోని అక్కన్నమాదన్న మహంకాళి దేవాలయం,బంగారు మైసమ్మ దేవాలయం,ఉప్పుగూడ మహంకాళి దేవాలయం,సుల్తాన్‌షాహి జగదాంబ దేవాలయం,రేణుక ఎల్లమ్మ దేవాలయం, నల్లపోచమ్మ దేవాలయం,బేలా మాతేశ్వరి ముత్యాలమ్మ ..మిగతా 2లో



# సీఎం ఢిల్లీ టూర్

### పలు అంశాలపై చర్చించే అవకాశం
### నామిటెడ్ పదవులు, టీపీసీసీ నియామకంపై చర్చించే అవకాశం

హైదరాబాద్ జులై 21 (ప్రభాత ఉదయం): సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. రెండు రోజుల పాటు సీఎం రేవంత్ రెడ్డి తో సహా పలువురు మంత్రులు ఢిల్లీలోనే ఉండనున్నారు. శనివారం సాయంత్రం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీకి బయలుదేరి వెళ్లగా.. రెండు రోజులుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హస్తినలోనే మకాం విసినట్లు సమాచారం.. ఆదివారం సాయంత్రం డిప్యూటీ సీఎం భట్టితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో సమావేశం కానున్నారు. ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ప్రకటించిన రెండు లక్షల ఋణమాఫీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారు. దీనికి సంబంధించిన అనేక విషయాలను వారికి వివరించనున్నారు. త్వరలో రాహుల్ గాంధీతో సభ నిర్వహించాలని భావిస్తున్న నేపథ్యంలో ఆయనను ఆహ్వానించే అవకాశముంది. అదేవిధంగా పీసీసి ..మిగతా 2లో

# అఖిలపక్ష భేటీ

### కన్వర్ యాత్ర వివాదం, నీట్ పేపర్ లీక్ అంశాలపై విపక్షం గరం



న్యూఢిల్లీ, జులై 21 (ప్రభాత ఉదయం): పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు ప్రభుత్వం ఆదివారం నిర్వహించిన అఖిలపక్ష భేటీలో విపక్షాలు కన్వయర్ యాత్ర వివాదం, నీట్ పేపర్ లీక్, లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవి వంటి పలు అంశాలను లేవనెత్తాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు హాజరు కాగా, కాంగ్రెస్ పార్టీ నుంచి గౌరవ్ గగోయ్, ఎస్పీ నేత కే సురేష్ హాజరయ్యారు. ఎల్జేపీ నేత చిరాగ్ పాశ్వాన్, ఎస్పీ ఎంపీ రాం గోపాల్ యాదవ్, ఆప్ సంజయ్ సింగ్, ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ, ఎన్సీపీ నేత ప్రఫుల్ పటేల్ సహా పలు పార్టీల ప్రతినిధులు అఖిలపక్ష భేటీకి హాజరయ్యారు. ఈ సమావేశంలో కన్వర్ యాత్ర మార్గంలో హెూటళ్లు, దుకాణాల యజమానుల పేర్లను ప్రదర్శించాలని యూపీ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల అంశాన్ని ఎస్పీ, ఆప్ లేవనెత్తాయని సమాచారం. లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవిని విపక్షాలకు కేటాయించాలని, ఈ పదవిని ఖాళీగా ఉంచడం సమంజసం కాదని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గగోయ్ సూచించారు. బిహార్‌కు ప్రత్యేక హెూదా కేటాయించాలని ఎల్జేపీ, జేడీయూ డిమాండ్ చేశాయి. ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వాలని వైసీపీ డిమాండ్ చేసింది. మరోవైపు ఏపీకి ప్రత్యేక హెూదా ప్రకటించాలని ఎన్డీయే భాగస్వామ్యపక్షం టీడీపీ డిమాండ్ చేయకపోవడాన్ని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ తప్పుపట్టారు. ఎన్నికల అనంతరం ఏపీలో చెలరేగుతున్న హింస, విపక్షంపై జరుగుతున్న దాడులపై ఈ సమావేశంలో వైసీపీ ప్రస్తావించింది.



# భారీ వర్షాలతో అప్రమత్తం

### గోదావరి ఉధృతిపై నిరంతరం నిఘా
### మంత్రి పొంగులేటి ఆదేశాలు

హైదరాబాద్, జులై 21 (ప్రభాత ఉదయం): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారడంతో తెలంగాణపై సైతం ప్రభావం పడింది. గత రెండు, మూడు రోజులుగా రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని జిల్లాల కలెక్టర్ లు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి ఆదివారం సాయంత్రం అన్ని జిల్లాల్లో వరద పరిస్థితిని సమీక్షించారు. అన్ని జిల్లాల అధికారులు, సిబ్బంది పునరావాస చర్యల్లో నిమగ్నం కావాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా గోదావరి ఉధృతిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని అన్నారు.

#### భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురవడం, ఎగువ నుంచి వరద నీరు వస్తుండటంతో గోదావరి ఉధృతి పెరిగింది. ఇప్పటికే భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. గోదావరి పరివాహ ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, రెస్క్యూటీమ్‌లను వినియోగించాలని అధికారులకు మంత్రి పొంగులేటి ..మిగతా 2లో

# గోదావరి ఉగ్రరూపం

మొదటి పేజీ తరువాయి...

వచ్చే అవకాశం ఉండడం తో.. ఆయా ప్రాంతాల్లోని ప్రజలను ముందుగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. పట్టణంలో 10 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. పునరావాస కేంద్రాలలో తలదాచుకునే ప్రజలకు అన్ని వసతులు ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న ఎడతెరపిలేని వర్షాలతో పాటు.. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు మరింతగా వరద పెరిగే అవకాశాలున్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. వరద ఇంకా పెరిగి.. గోదావరి నీటి మట్టం 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తే.. భద్రాచలం నుంచి దుమ్ముగూడెం చర్ల మండలాలతో పాటు అటు ఆంధ్రప్రదేశ్ కూనవరం చింతూరు వి.అర్.పురం మండలాలకు రాకపోకలు నిలిచిపోనున్నాయి. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు జలాశయానికి ఎగువ నుంచి భారీ వరద వస్తుండటంతో.. ఈరోజు మొత్తంగా 5 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. అయితే.. 1986 సంవత్సరంలో చరిత్రలోనే గరిష్ఠంగా గోదావరికి 75.60 అడుగులకు నీటిమట్టం చేరుకుంది. ఇక అప్పటి నుంచి ఇప్పటి వరకు అదే రికార్డు. 2022లో కురిసిన భారీ వర్షాలకు 71.30 అడుగులకు నీటిమట్టం పెరిగింది. 1990లో 70.3 అడుగులకు, 2006లో 66.9 అడుగులకు, 1976లో 63.9 అడుగులకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం చేరింది.

## మూడు రోజులు భారీ వర్షాలు

### తెలంగాణ వ్యాప్తంగా దంచికొడుతున్న వానలు



హైదరాబాద్ జులై 21 (ప్రభాత ఉదయం): తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఒడిశా పరిసరాల్లో కొనసాగుతున్న అల్పపీడనం వాయువ దిశగా కదులుతూ ఆదివారం ఉదయం 8.30 ఒడిశాను ఆనుకొని ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగుతుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న 12గంటల్లో ఛత్తీస్‌గఢ్ మీదుగా వాయువ్య దిశగా కదిలి క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని పేర్కొంది. రుణపవన ద్రోణి సగటు సముద్రమట్టం వద్ద జైసల్మేర్, కొటా, గుణ, మాండ్లా, ఇంటీరియర్ ఒడిశా, ఛత్తీస్‌గఢ్.. తూర్పు-ఆగ్నేయ బంగాళాకాతం మీదుగా అల్పపీడనం మధ్యగా వెళ్తుందని తెలిపింది. ఈ క్రమంలో రాగల మూడురోజు రోజుల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉ ందని తెలిపింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పలుచోట్ల ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లా భారీ వర్షాపాతం నమోదైంది. నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, హన్మకొండ, ములుగు, ఆదిలాబాద్‌లో భారీ నుంచి అతిభారీ వర్షాపాతం రికార్డయ్యింది. మరికొద్ది జిల్లాల్లో మోస్తరు వాన కురిసింది. అత్యధికంగా నిజామాబాద్ జిల్లా వెంపల్లెలో 18.5 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. అలాగే, ముప్కల్‌లో 12.5, అలూర్‌లో 15, నవీపేటలో 11.8, రేంజల్‌లో 11.8 సెంటీమీటర్ల వర్షం కురిసింది. నిర్మల్ జిల్లా మామడలో 13.8, ఖానాపూర్‌లో 11.9, ములుగ జిల్లా మల్లంపల్లిలో 12.7 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.



గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే జీఎం ఆర్

## బాబా ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి: ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, జూలై 21(ప్రభాత ఉదయం) గురు పౌర్ణమి సందర్భంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ.శ్రీ.శ్రీ సంకల్ప సిద్ధి సాయి నాథ ఆలయంలో సాయిబాబా ని ఎమ్మెల్యే జిఎంఆర్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... బాబా ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## భార్య భర్తల మధ్య ఏర్పడ్డ చిన్న చిన్న మనస్పర్థల కారణంగా భర్త ఉరేసుకుని ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న సుధీర్ కుమార్ రెడ్డి

బుద్వేల్, జూలై21(ప్రభాత ఉదయం): భార్యాభర్తల మధ్య ఏర్పడిన చిన్న చిన్న మనస్పర్థల కారణంగా ఓ వ్యక్తి తాను ఉంటున్న ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శనివారం అర్ధరాత్రి 12 : 30 నిమిషాలకు అత్తాపూర్ భరత్ నగర్ లో జరిగింది. ఆత్మహత్య చేసుకునే ముందు నేను చనిపోతున్నానని... స్నేహితులకు మెసేజ్ పెట్టాడు. స్నేహితుల ద్వారా సమాచారం తెలుసుకున్న సుధీర్ కుమార్ రెడ్డి భార్య శ్వేత ఇంటికి వచ్చి చూడగా భర్త మరణించి ఉ న్నాడు . వివరాల్లోకి వెళితే..... గద్వాల్ కు చెందిన లోకా రెడ్డి కుమారుడు సుధీర్ కుమార్ రెడ్డి (35 ) తో కర్నూల్ ప్రాంతానికి చెందిన శ్వేత కు వివాహం జరిగింది. రెండు సంవత్సరాలు దక్షిణాఫ్రికాలో ఉద్యోగం చేసి తిరిగి ఇండియాకు వచ్చారు. ప్రస్తుతం అత్తాపూర్ భరత్ నగర్ లో నివాసం ఉంటున్నారు. శ్వేత ఉద్యోగం చేస్తుండగా, సుధీర్ కుమార్ రెడ్డి ఆరు నెలలుగా ఖాళీగా ఉంటున్నాడు. శ్వేత అన్నయ్య కుటుంబం అత్తాపూర్ లో ఉంటారు. వాళ్ళ ఇంట్లో కొద్ది రోజుల్లో వివాహం ఉండడంతో శనివారం శ్వేతతో పాటు సుధీర్ కుమార్ రెడ్డి కూడా శనివారం షాపింగ్ కి వెళ్ళారు. సుధీర్ కుమార్ రెడ్డి చెల్లెలు ఆస్ట్రేలియ నుంచి గద్వాల్ కు వచ్చింది. మనం గద్వాల్ వెళ్లి చెల్లిని చూసి వద్దామని షాపింగ్ అనంతరం భార్య శ్వేతతో సుధీర్ కుమార్ రెడ్డి చెప్పాడు. ఆమె దానికి నిరాకరించింది . దీంతో సుధీర్ కుమార్ రెడ్డి నేను గద్వాల్ కి వెళ్లి చెల్లిని కలిసి వస్తానని అత్తాపూర్ నుంచి వచ్చేసాడు. ఆయన గద్వాల్ కు వెళ్లకుండా భరత్ నగర్ లోని తన ఇంటికి వెళ్లి ఫ్యాన్ కు బెడ్ షీట్ తో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు . ఈ విషయాన్ని స్నేహితులకు మెసేజ్ చేయడంతో వారి ద్వారా విషయం తెలుసుకున్న భార్య శ్వేత తన ఇంటికి వచ్చే లోగా భర్త మరణించి కనిపించాడు. ఈ విషయాన్ని శ్వేత సుధీర్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు . సుధీర్ కుమార్ రెడ్డి తండ్రి లోకా రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసును నమోదు చేసుకున్న అత్తాపూర్ ఇన్స్పెక్టర్ వెంకటరామిరెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.



## సాయి బాబా ఆలయంలో జరిగిన గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్

కొత్తకోట, జూలై 21(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకల్లో మాజీ జడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు భక్షి శ్రీధర్ రావు కురుమూర్తి దేవస్థానం మాజీ డైరెక్టర్ నగరాల శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మాజీ జడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్ ,ఐటిఐ చైర్మన్ గంగాధర్ ,ఎల్ఐసి కృష్ణయ్య,లక్ష్మన్న గారి రవీందర్ రెడ్డిల ను శాలువాతో సన్మానించి సత్కరించారు.

## పాతనగరంలో అంగరంగ వైభవంగా అమ్మవారి ఘటాల ఊరేగింపు

మొదటి పేజీ తరువాయి...

దేవాలయం, గౌలిపురా మహంకాళి దేవాలయం,మాతేశ్వరి పోచమ్మ దేవాలయం, గజానంద్ వ్యాయామశాల శ్రీమాతేశ్వరీ పోచమ్మ దేవాలయం,మురాద్‌మహల్,సీఐబీ క్వార్టర్స్‌లోని నల్లపోచమ్మ దేవాలయం,గాంధీనికేతన్ బంగారు మైసమ్మ,సుల్తాన్ షాహి,వివేకానందనగర్ దేవి బంగారుమైసమ్మ,మగ్దూంపురా ఎల్లమ్మ దేవాలయం,మేకల్ బండలోని నల్లపోచమ్మ దేవాలయం,ఓమ్‌నగర్‌లోని పోచమ్మ,ముక్కెర బస్తీలోని నల్లపోచమ్మ,కందికల్ గేట్ లోని శ్రీ ఏదమ్మ దేవాలయం,పటేల్ నగర్‌లోని రేణుక ఎల్లమ్మ దేవాలయం తదితర అమ్మవారి ఆలయాల ఘటాలను షాలిబండా నుంచి సామూహిక ఊరేగింపుగా వెళ్లి ఆలయాలలో శాస్త్రోక్తంగా ప్రతిష్ఠాపన పూజలు నిర్వహించారు. అమ్మవారి ఘటాల సామూహిక ఊరేగింపులో భాగంగా దారిపొడవునా దక్షిణమండలం డీసీపీ స్నేహ నెహ్రా ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.లాల్ దర్వాజా మోడ్ వద్ద భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షులు గాజుల అంజయ్య అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్ద రాజ్య సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్,వివిధ ఆలయ కమిటీ చైర్మన్‌లు రాకేష్ తివారి,మధుసూధన్‌యాదవ్,ఎర్మని కైలాష్,జనగామ మధుసూధన్‌గౌడ్,సి.రాజేందర్ యాదవ్,పొటేల్ సదానంద్ యాదవ్,మాణిక్ ప్రభు గౌడ్,కె.వెంకటేష్,ఆలయ కమిటీ ప్రతినిధులు మారుతియాదవ్,సతీష్‌ముదిరాజ్,తిరుపతి నర్సింగ్‌రావు,బద్రీనాథ్‌గౌడ్ ,పొటేల్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



భవాని కాలనీ నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న కాలనీ ప్రతినిధులు

## భవాని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎం.శ్రీనివాస్ యాదవ్

రాజేంద్రనగర్,జులై (ప్రభాత ఉదయం) భవాని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఆదివారం వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో ప్రశాంతంగా జరిగాయి.ఎన్నికల పరిశీలకులుగా ఏ. వెంకటేశ్వరరావు, ఏ.రామారావు, సత్యనారాయణ రెడ్డి,మోహన్ రెడ్డి,లీగల్ అడ్వైజర్లు లక్ష్మీకాంత్ రెడ్డి,మోహన్,వెంకట్ రావు,సుగుణ చంద్ ఆధ్వర్యంలో ఎన్నికలు సజావుగా నిర్వహించారు.కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలగా నువ్వా నేనా అనే విధంగా ఉత్కట్టంగా కొనసాగాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ పర్యవేక్షణలో ఎన్నికలు సజావుగా సాగాయి. ఈ ఎన్నికలో మొత్తం 422 మంది సభ్యులకు 341మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు పోలింగ్ కొనసాగింది.ఎన్నికల అనంతరం ఓట్ల లెక్కింపు జరిగింది.ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా రెండవసారి ఎం.శ్రీనివాస్ యాదవ్ తన ప్రత్యర్థి పోలీస్ యాదయ్యపై 256 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. అసోసియేట్ అధ్యక్షునిగా ఏ.చంద్రకాంత్ రావు, ఉపాధ్యక్షునిగా ఎస్.వి సతీష్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా అక్యం కృష్ణ యాదవ్,కార్యదర్శిగా జి. శ్రీనివాస్ యాదవ్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్.ఎం. భాష,ప్రచార కార్యదర్శిగా బండి నరోత్తంరెడ్డి, కంట్రోల్,స్పోర్ట్స్ సెక్రెటరీ గా రూపేష్ శుక్ల, కోశాధికారిగా మహమ్మద్ అజీజ్ లు అత్యధిక మెజార్టీతో నూతన కమిటీ ఎన్నికల్లో గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...భవానికాలనీ అభివృద్ధికి తమ వంతు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. తనను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం అందుబాటులో ఉంటూ కాలనీ సంక్షేమ కోసం పాటుపడతానని వెల్లడించారు.



గురు పౌర్ణమి సందర్భంగా ఉపాధ్యాయుడు దేవన్నను సన్మానిస్తున్న ఎం వెంకటేశ్వర్ రెడ్డి

## సమాజంలో గురువులదే కీలక పాత్ర

### వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి

కొత్తకోట, జూలై 21(ప్రభాత ఉదయం)సమాజంలో గురువులదే కీలక పాత్ర అని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా వందేమాతరం యోగ గ్రూప్ సభ్యులు గురువు దేవన్న ను ఆత్మీయ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.చేశారు . ఈ కార్యక్రమంలో యోగ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో అప్రమత్తం

మొదటి పేజీ తరువాయి...

సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముంపు ప్రాంతాల్లో చేపట్టవలసిన చర్యలపై ఉన్నతాధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.

### కలెక్టర్లకు మంత్రి పొంగులేటి ఆదేశాలు

ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా సంబంధిత ప్రభుత్వ విభాగాలతో కలసి జిల్లాల కలెక్టర్లు జాగ్రత చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు. ప్రధాన వాగుల వద్ద, రోడ్లపై నీరు ప్రవహించే సమీప కాలువల వద్ద తగు బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదకరంగా ప్రవహించే వాగులను ప్రజలు దాటకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని జిల్లాల్లో కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి, వర్షాలు, వరదల పరిస్థితిని ఎప్పటికప్పుడూ పోలీస్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఏ విధమైన సహాయం కావాలన్నా ఏ సమయంలోనైనా హైదరాబాద్ లో ఉన్నతాధికారులను, తనను సంప్రదించవచ్చునని మంత్రి పొంగులేటి చెప్పారు.

## సీఎం ఢిల్లీ టూర్

మొదటి పేజీ తరువాయి...

అధ్యక్ష పదవి చర్చ జరిగే అవకాశం కూడా కనిపిస్తోంది. ఇంకో వైపు నామినేటెడ్ పదవులుపై ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతలతో చర్చించనున్నారు. ముఖ్యంగా రెండు రోజుల పర్యటనలో పార్టీకి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించే అవకాశం ఉ ంది. ఇప్పటికే 35 మందికి నామినేటెడ్ పదవులు ఇచ్చిన సీఎం ఇంకో 15నుండి 20 మందికి ఇవ్వాలని భావిస్తున్నారు. కష్టపడ్డ వారికి కాకుండా భజన చేసే నేతలకు పదవులు ఇచ్చారని విమర్శల నేపథ్యంలో వాటిపై చర్చించనున్నట్లు తెలుస్తుంది. మరోవైపు జూలై 24 నుండి శాసన మండలి, అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ అంశం కూడా తెరపైకి రానున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. పార్టీలో జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలు అధిష్ఠానానికి తలనొప్పిగా మారింది.



కాలువలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం కాదు మాది... పని చేసి చూపిస్తాం

### ఎమ్మెల్యే జిఎంఆర్

### శంకర్ సముద్రం నీటిని పూజలు చేసి వదిలిన ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, జూలై 21(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పే ప్రభుత్వం కాదని... పనిచేసి ప్రజల కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వమని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోట మండలంలోని శంకర్ సముద్రం రిజర్వాయర్ కనిమెట్ట, పాలెం, నిర్వేన్ గ్రామలకు వెళ్లే కుడి కాలువ కు మోటార్లను ఆన్ చేసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నీటిని విడుదల చేశారు. గత ప్రభుత్వంలో దాదాపు రెండేళ్లుగా 17 మోటార్లకు గాను కేవలం రెండు మోటార్లే నడుస్తున్నడంతో, కుడి కాలువకు పూర్తి స్థాయిలో నీళ్లు రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని జియంఆర్ ఎమ్మెల్యే నిధుల ద్వారా నిధులు మంజూరు చేసి, యుద్ధ ప్రాతిపదికన మోటార్ రిపేర్ పనులను పూర్తి చేయించి, మొత్తం 17 మోటర్ల ద్వారా కుడి కాల్వకు నీటిని విడుదల చేయడంతో కుడి కాలువ ఆయకట్టు రైతులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేసి జీయంఆర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థిని రమావత్ రేణు శ్రీ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన

### గిరిజన సంఘాల ఆధ్వర్యంలో చైతన్య కాలేజ్ వద్ద ధర్నా

హైదరాబాద్, జూలై 21(ప్రభాత ఉదయం)గిరిజన విద్యార్థిని రమావత్ రేణు శ్రీ ఆరోగ్య పరిస్థితిపై గిరిజన సమాఖ్య నిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం తెలంగాణ సంఘాల ఆధ్వర్యంలో ఓమ్ని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రమావత్ రేణు ఆరోగ్య పరిస్థితి పై ఆందోళనతో గ్రీన్ హిల్స్ కాలనీలో గల చైతన్య కాలేజ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్ లో మాట్లాడుతూ... శ్రీ చైతన్య కళాశాల బోధన సిబ్బంది ఒత్తిడి వల్లనే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిందని ఆరోపించారు. ర్యాంకుల కోసం విద్యార్థుల జీవితాల తో చెలగాటమాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామిడి వంశీవర్ధన్ రెడ్డి, ఎం చంద్రశేఖర్ రెడ్డి ,గిరిజన సంస్కృతి పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు రమావత్ ధర్మానాయక్, బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాంధీ నాయక్, గిరిజన మహాశక్తి రాష్ట్ర అధ్యక్షులు చందర్ నాయక్, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర లక్పతి నాయక్, గిరిజన సంఘాల నాయకులు మల్లేష్ నాయక్ , ఎస్టీ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ రవి నాయక్ తో పాటు వివిధ గిరిజన సంఘాల నేతలు పాల్గొన్నారు...ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జర్పుల శివనాయక్ (ప్రచండ) మాట్లాడుతూ... అచ్చంపేట మండలం చేదురుభావి తండాకు చెందిన రమావత్ రేణు శ్రీ ఓమ్ని హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది ఆమె ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉంది వెంటనే మెరుగైన వైద్యం అందించి రేణు శ్రీని కాపాడాలని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు... మారుమూల ప్రాంతం నుంచి వచ్చే గిరిజనులు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల విద్యార్థుల నుంచి వేలాది రూపాయల ఫీజులు పేరుతో వసూలు చేసి కార్పొరేట్ కాలేజీ యాజమాన్యాలు పబ్బం గడుపుతున్నాయని కార్పొరేట్ కాలేజీలల్లో హాస్టలల్లో పూర్తిగా భద్రత లేకుండా పోయిందని విమర్శించారు... గుర్తింపు లేకుండా నడిచే కార్పొరేట్ కాలేజీలు విద్యార్థులను ఇబ్బంది కలిగించే కార్పొరేట్ కాలేజీల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల పట్ల చిన్నచూపు తగదని జరగరానిది ఏదైనా జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామన్నారు. అనంతరం ఓమ్ని హాస్పిటల్ లో ఉన్న బంధువులను పరామర్శించి ఓదార్చారు.రేణు శ్రీ త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ముఖేష్ నాయక్, హరీష్ నాయక్, రమావత్ చత్రు నాయక్,యాదమ్మ, వీరస్వామి, జైపాల్ నాయక్ ,శంకర్ నాయక్ వినోద్ నాయక్, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా నాయకులు అరుణ్ కుమార్ గౌడ్, చిన్నా, బన్నీ, ఉపేందర్, భాను ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.




శ్రీ చైతన్య కళాశాల ముందు ఆందోళన చేస్తున్న గిరిజన సమాఖ్య ప్రతినిధులు

# మైలార్‌దేవులపల్లి డివిజన్‌లో ఘనంగా బోనాల పండుగ


లక్ష్మి గూడలో బోనాల ఉత్సవాలు



బాబుల్ రెడ్డి నగర్ లో జరిగిన బోనాలు ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వెంకటేష్

రాజేంద్రనగర్,జులై 21(ప్రభాత ఉదయం) ఆషాడ బోనాల బోనాల పండుగను పురస్కరించుకొని మైలార్ దేవులపల్లి డివిజన్ పరిధిలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్,లక్ష్మీగూడ,దుర్గానగర్,పాత ఉడంగడ్డ,ఎన్టీఆర్ నగర్,తదితర బస్తీలలో మహిళలు బోనాలను నెత్తిన ఎత్తుకొని ప్రధానవీధుల గుండా డప్పువాయిద్యాల డప్పు వాయిద్యాలు,డీజే చప్పుళ్ళ,పోతురాజుల విన్యాసం,యువకుల కేరింతలు,శివసత్తుల పూనకాలతో అమ్మవారి ఆలయాల వద్దకు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామదేవతలకు బోనాలు, నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.బోనాల ఊరేగింపులో రాజేంద్రనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఈ సంవత్సరం అమ్మవారు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని,సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటల తో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.ప్రతి సంవత్సరం కోరిన కోరికలు నెరవేర్చే పోచమ్మకు బోనాలతో మొక్కులు చెల్లిస్తామని,మమ్ములను..మా గ్రామాన్ని పిల్లాపాపలతో చల్లగా చూడాలని పోచమ్మ తల్లిని కోరుకున్నామని తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని గ్రామపెద్దలు తెలిపారు.డివిజన్ లోని వివిధ కాలనీలో పట్టణవాసులు పోచమ్మ ఆలయం వద్ద బోనాలు సమర్పించి ముక్కులను తీర్చుకున్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది.



తమ ఇంట్లో బోనాల తో టి. రాము గౌడ్

# మైలార్‌దేవ్‌పల్లిలో బోనాలు

బుద్వేల్, జూలై21(ప్రభాత ఉదయం) : సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో బోనాల జాతర జరిగిన రోజున రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లిలో బోనాల వేడుకలు నిర్వహిస్తారు. మైలార్ దేవుపల్లిలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఆదివారం బోనాల ఉత్సవాలు కనుల పండుగగా జరిగాయి. ప్రతి ఇంటి వారు అమ్మవారికి బోనం సమర్పించారు. వర్షాలు బాగా కురవాలని, వాతావరణ మార్పులకు కారణంగా ఎవరికి ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకూ డదని మొక్కులు చెల్లించుకున్నారు. మైలార్ దేవ్‌పల్లిలో జరిగిన బోనాల వేడుకలలో ప్రకాష్ అన్నా యువసేన అధ్యక్షుడు టి రాము గౌడ్ పాల్గొని పూజలు చేశారు. తమ ఇంట్లో బోనాల అలంకరణను దగ్గరుండి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైలార్‌దేవ్‌పల్లి బోనాలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో బోనాలు జరిగిన రోజున ఇక్కడ బోనాలు సమర్పించడం ఆనవాయి తీగా వస్తుందన్నారు. ప్రజలందరూ చల్లంగా ఉండాలని, అమ్మవారి కి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. బోనాల ఉత్సవాలలో స్థానిక పెద్దలు పాల్గొన్నారు.



బోనమెత్తిన చిన్నారి బోనంతో యువతి



# స్థలం కబ్జాకు యత్నం

## 9 మంది ముఠా అరెస్ట్

రాజేంద్రనగర్,జులై 21(ప్రభాత ఉదయం):అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్బర్ హిల్స్ కాలనీలో 9 మంది వ్యక్తులను అత్తాపూర్ పోలీసులు అరెస్టు చేశారు.అక్బర్ హిల్స్ కాలనీలోని ఒక ఒక ప్లాట్ లో మారణాయుధాలు కలిగి ఉన్నారన్న సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు.అరెస్టు అయిన వ్యక్తుల వద్ద మూడు కత్తులు,రెండు ఎయిర్ పిస్టల్స్,ఒక గొడ్డలితో పాటు పలు పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ అయిన వారిలో నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎమ్మార్పీఎస్ నేత నరేందర్ కిడ్నాప్ వ్యవహారంలో ప్రమేయం ఉన్న ఇద్దరు నిందితులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.పట్టుబడ్డ వ్యక్తులు రౌడీషీటర్లు కూడా అయ్యుండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


గురు పౌర్ణమి సందర్భంగా యోగ గురువును సన్మానిస్తున్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్

# గురువును మించిన దైవం లేదు

## గురువును పూజించే గొప్ప పండుగ గురుపౌర్ణమి

## జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్

రాజేంద్రనగర్,జూలై 21(ప్రభాత ఉదయం) గురు పౌర్ణమి పర్వదినం ఎంతో శ్రేష్ఠమైనదని గురువులను పూజించే గొప్ప పండుగ అని రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ వేష విశ్వవిద్యాలయంలోని లైబ్రరీ ఆవరణలో 25 సంవత్సరాలుగా ఉచితంగా యోగ నేర్పిస్తూ ఎంతో మంది ఆరోగ్యాలు యోగ ద్వారా కాపాడుతున్న యోగ గురువు మూల్ చంద్ శర్మకి శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. అనంతరం పాదాభి వందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వై .శ్రీధర్ మాట్లాడుతూ ...గురువును మించిన దైవమే లేదని తెలిపారు.సద్గురువులను పూజించడం గురువుల ఆశీస్సులు తీసుకోవడంతో సమానమన్నారు.దీంతో చేసే పనిలో,కోరుకొనే సత్సంకల్పములు సిద్ధిస్తాయన్నారు.ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవడం ద్వార ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండడమే కాదని,సమాజ శాంతి కూడా వర్ధిల్లుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ రోజున గురుపూజోత్సవం జరిపి గురువులకు కానుకలు బహుమతులు సమర్పించి వారిని సత్కరించి వారి ఆశీర్వాదములు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.తమ జీవితానికి మార్గనిర్దేశం చేసి,ముక్తి వైపు నడిపించివందుకు ప్రతిఫలంగా ఇలా చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దాష్మంత్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,సురేందర్ రెడ్డి, అజీత్ సింగ్,నరేందర్ రెడ్డి,శివకుమార్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.




# కాటేదాన్ బ్యాటరీ రీసైక్లింగ్ పరిశ్రమలో రూ.50 లక్షల చోరీ




బుద్వేల్, జూలై21(ప్రభాత ఉదయం) : కాటేదాన్ లో గల బ్యాటరీ రీసైక్లింగ్ పరిశ్రమలో దొంగలు పడ్డారు. పరిశ్రమలోని బీరువా లో దాచిన రూ. 50 లక్షలు దోచుకెళ్లారు. వాచ్మెన్ ను కత్తితో బెదిరించి ఈ దోపిడీకి పాల్పడ్డారు. శనివారం అర్ధరాత్రి రెండున్నర గంటల సమయంలో జరిగిన ఈ చోరీ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కాటేదాన్ బుద్వేల్ లో రాజస్థాన్ కు చెందిన మహేందర్ కుమార్ అనే వ్యక్తి భారతీ ట్రేడర్స్ పేరుతో బ్యాటరీ రీసైక్లింగ్ పరిశ్రమను నిర్వహిస్తున్నాడు . మహేందర్ కుమార్ కు ఈ నెల 19న, 20న రూ.50 లక్షలు వచ్చాయి . వాటిని పరిశ్రమంలోని బీరువాలో దాచాడు. శనివారం సాయంత్రం నరేష్ కుమార్, కృష్ణ లు పరిశ్రమలో ఉన్నారు. అర్ధరాత్రి రెండున్నర గంటలకు నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు గేటు దూకి పరిశ్రమలోకి చొరబడ్డారు. వారి వద్ద ఉన్న కత్తి, ఇనుప రాడ్లతో నరేష్ కుమార్, కృష్ణ లను బెదిరించి బీరువా లో దాచిన యాభై లక్షలు దోచుకెళ్లారు. ఈ విషయాన్ని వాచ్మెన్లు తమ యజమాని మహేందర్ కుమార్ కు సమాచారమివ్వగా, ఆయన ఆదివారం ఉదయం మైలార్ దేవ్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు . పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ నరేందర్, డీఐ బిక్షపతి లు సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. డాగ్ స్క్వాడ్ ను రప్పించి పరిసర ప్రాంతాలలో పరిశీలించారు. క్లూస్ టీం ద్వారా వేలిముద్రలు సేకరించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు వెల్లడించారు.


శివారాంపల్లి శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రదానాచార్యులు శ్రీనివాస్, ఉప ప్ర దానాచార్యురాలు రాజేశ్వరి లను సన్మానిస్తున్న పెండ్యాల చంద్రమోహన్

# గురువులకు సన్మానం

బుద్వేల్, జూలై21(ప్రభాత ఉదయం): శివారాంపల్లి శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వ్యాస పూర్ణిమ ( గురుపౌర్ణిమ) రోజు వ్యాసుని పుట్టినరోజు సందర్భంగా గురువులను పూజించడం మన సంప్రదాయం అని, పాఠశాలలో పని చేస్తున్న ఆచార్యులకు, కర్మాచార్యులకు సమితి అధ్యక్షుడు పెండ్యాల చంద్రమోహన్ నగదు బహుమతి ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీ గున్నాల దశరథ్ రెడ్డి, సమితి కార్యదర్శి శ్రీకాంతాల రమేష్, సమితి ఉపాధ్యక్షులు శ్రీ సదాల చంద్రారెడ్డి, పాఠశాల కమిటీ కార్యదర్శి శ్రీ గొట్టి అనిల్ , సమితి సహకార్యదర్శి శ్రీ షీలా సంతోష్ , సమితి ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కందాడ జనార్దన్ రెడ్డి , చెరుకుపల్లి సింహం రెడ్డి, కమిటీ సభ్యులు దాసరి సత్యనారాయణ, గుమ్మడి మోహన్ రెడ్డి , ఆకుల జగదీష్, పాఠశాల పూర్వ విద్యార్థి కాంటెకర్ హరికిషన్ , 3వ తరగతి నుండి 8వ తరగతి వరకు విద్యార్థులు, పాఠశాల పోషకులు గురు పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు .



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్

# విష సంస్కృతిని తరిమికొట్టండి

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### బెదిరింపులకు భయపడకండి.. అండగా నేనున్నా


### ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లకు ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ బరోసా

రాజేంద్రనగర్, జూలై 21 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులను వేధింపులకు గురి చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హెచ్చరించారు. డబ్బు డిమాండ్ చేస్తూ బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న వారి పై వెంటనే పోలీసులకు ఫిర్యాదు. చేసి, వారిని పట్టించాలని ఆయన కరస్పాండెండ్లకు సూచించారు. ఈ విషయ సంస్కృతి ని సమాజంలోని ప్రతి ఒక్కరూ తరిమికొట్టాల్సిన అవసరం ఉందన్నారు.గత కొన్ని రోజులుగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆదిత్య టాలెంట్ స్కూల్, సెంట్ ఆంథోనీస్ స్కూల్, గీతాంజలి జూనియర్ కాలేజీ, వైష్ణవి జూనియర్ కాలేజీలతో పాటు మరికొన్ని పాఠశాలలకు వివిధ విద్యార్థి సంఘాలకు చెందిన నాయకులమంటూ గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి చందాలు ఇవ్వాలని, లేని పక్షంలో ఎక్కువ ఫీజులు తీసుకుంటున్నారని, పుస్తకాలు అమ్ముతున్నారని నానా హంగామా సృష్టించి భయభ్రాంతులకు గురిచేస్తుండడంతో వారి వేధింపులు తట్టుకోలేక రాజేంద్రనగర్, గండిపేట్ మండలాల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘాల ప్రతినిధులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలసి తమ గోడు చెప్పుకున్నారు. దాంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ డిసిపికి ఫోన్ చేసి పాఠశాలల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, పోలీస్ సహకారం అందించాలని సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్, గండిపేట్ మండలాలలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను విద్యార్థి సంఘాల నాయకులమంటూ బెదిరించే వారించే వారిని పోలీసులకు పట్టించి, వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో సీసీ కెమెరాల నిఘా కొనసాగించాలని సూచించారు. ఏ ఒక్క పాఠశాల కరస్పాండెంట్, యజయాని ఆందోళన చెందవద్దని మీకు అండగా నేను ఉన్నాను, ప్రభుత్వం ఉందని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో రాజేంద్రనగర్, గండిపేట్ మండలాల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రభాకరాచారి, ఆనంద్, శ్రావణ్ కుమార్, నర్సింహారెడ్డి, ప్రతినిధులు ఎస్. జయప్రకాష్, ఎస్ఆర్.రజినీకాంత్, డా సంజీవ, కరుణాకర్, బోయ లక్ష్మణ్, మనోహర్, కిరణ్, శ్రీనివాస్ రావు, రాజేందర్, సందీప్, మధుసూదన్, భీమయ్య, వాజీద్, సలీమ్, ప్రభునందన్, రఫీ, ఐలయ్య, ప్రకాస్సింగ్, ముస్తాక్, భాస్కర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్, వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.



# కాటేదాన్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు

బుద్వేల్, జూలై21(ప్రభాత ఉదయం): గురు పూర్ణిమ సందర్భంగా కాటేదాన్ టీఎన్జీవోస్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు . ఈ వ్రత పూజలలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమాలను దేవాలయ కమిటీ సభ్యులు దగ్గరుండి పర్యవేక్షించారు.


కాశి విశ్వేశ్వరుడి ఆలయంలో బొక్క బాల్ రెడ్డి కి జ్ఞాపికను అందజేస్తున్న పూజారులు


కాశీ విశ్వేశ్వరుని దర్శించుకుంటున్న బిజెపి రాష్ట్ర నాయకులు బాల్ రెడ్డి

# కాశీ విశ్వేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

## కాశీ విశ్వనాథుడిని దర్శించుకున్న బాల్ రెడ్డి

రాజేంద్రనగర్, జూలై21(ప్రభాత ఉదయం) గురు పౌర్ణమి సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి వారణాసి లోనికాశీ విశ్వనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాజకీయ విశ్లేషకుడు చంద్రశేఖర్ తో కలిసి విశ్వంతునికి అభిషేకం నిర్వహించి అత్యంత పవిత్రమైన సప్తఋషి హారతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ... కాశీ విశ్వేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. కాశీ పురోహితులు నిర్వహించిన హారతి తన జీవితంలో మర్చిపోలేని అనుభూతి ఇచ్చిందన్నారు.కాశీ విశ్వనాథ దేవాలయం మహంత్ రాజన్ భూషణ్ త్రిపాఠి వీరికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# బోనాల ఉత్సవాలు తెలంగాణ ప్రతీక



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సన్మానిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు



బి ఆర్ ఎస్ యువనేత కార్తీక్ రెడ్డిని సన్మానిస్తున్న కమిటీ ప్రతినిధులు



ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిల నుసన్మానిస్తున్న కమిటీ ప్రతినిధులు

## ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**శంషాబాద్ అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు**

**బోనాలు ఉత్సవాలలో వేడుకల్లో పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,యువ నేత కార్తీక్ రెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి.**

శంషాబాద్, జూలై 21 (ప్రభాత ఉదయం) ప్రతి ఏటా ఆషాడ మాసంలో నిర్వహించే తెలంగాణ సంప్రదాయబద్ధమైన బోనాల వేడుకలను శంషాబాద్ లో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధురానగర్. ఆర్.బి నగర్. సిద్ధాంతి పోచమ్మ గడ్డ. కాపుగడ్డ. యాదవ బస్తి. రాళ్లగూడ. ఎయిర్ పోర్ట్ కాలనీ. తదితర బస్సులలో బోనాల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఒకవైపు ఉదయం నుండి వర్షం కురుస్తున్న భక్తులు మాత్రం దానిని ఖాతర్ చేయకుండా తలపై బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. శంషాబాద్ లో జరిగిన బోనాల వేడుకలకు చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి. మైలార్ దేవుపల్లి. కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి. శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి. బిజెపి నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్. కొలను గురువారెడ్డి. తదితరులు ప్రత్యేకంగా అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధురానగర్ పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు స్థానిక స్రవంతి శ్రీకాంత్ రెడ్డి. సింగిల్ విండో చైర్మన్ ముద్దం మల్లారెడ్డి. కో ఆప్షన్ మెంబర్ కవిత ప్రసాద్. గొల్లపల్లి మాజీ సర్పంచ్ కొత్తపల్లి శ్యాంసుందర్. మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి. తోట రాములు. జెల్లపల్లి శ్రీనివాస్. దమ్మాయిగూడ సంతోష్ రెడ్డి. మునగాల రాజిరెడ్డి. ఈదుల నరసింహ గౌడ్. పవన్ గౌడ్. తోట విటల్ . మల్ రెడ్డి అమరేందర్ రెడ్డి. గాజుల రాజు. జైహింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని సన్మాని స్తున్న బిజెపి నాయకులు

## పార్లమెంట్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా: ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**ప్రజలు, బిజెపి బూత్ స్థాయి కార్యకర్త నా గెలుపుకు చేసిన కృషి మరువలేనిది**



రాజేంద్రనగర్, జూలై21(ప్రభాత ఉదయం) పార్లమెంట్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం భారతీయ జనతా రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన అరాంఘర్ మెట్రో క్లాసిక్ గార్డెన్ లో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ను బిజెపి నాయకులు సన్మానించారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యునిగా గెలిపించిన సందర్భంగా ఓటర్లు ,పార్టీ కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలుపుటకు కృతజ్ఞత సభ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... బూత్ స్థాయి నుండి పని చేసి నన్ను పార్లమెంట్ సభ్యునిగా గెలిపించిన నాయకులు, కార్యకర్తలు, ఓటర్లకు జన్మంతా రుణపడి ఉంటానన్నారు. నా విజయంలో కీలక పాత్ర పోషించిన ప్రతి బూతు స్థాయి నాయకుడు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. దానం ఎన్నికల ముందు ఆశీర్వాద యాత్ర పేరిట ప్రజల ఆశీర్వాదం కోసం ప్రజల ముందుకు వెళ్లడం జరిగిందన్నారు. రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి మాట్లాడుతూ ... అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు చేసిన కృషి ఎంత ఉందని అదే స్ఫూర్తితో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక ఎన్నికల్లో వాటిని బలోపేతం చేసి కేడర్ ను క్షేత్రస్థాయిలో నిర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఎం సంగీత గౌరీ శంకర్, బిజెపి కో కన్వీనర్ మహాలింగం గౌడ్, జిల్లా మాజీ అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్, రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్ గౌడ్, రాజేంద్రనగర్ కంటెస్టెడ్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ భీమార్జున్ రెడ్డి, కాడెం సుధాకర్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు డి లక్ష్మీనారాయణ, బొక్క బాల్ రెడ్డి, నందకిషోర్, కొమురయ్య, జోగి రవి, మండల అధ్యక్షులు విజయ్ కుమార్, అడికె జనార్ధన్, బాబురావు, మహేష్ యాదవ్, బిక్షపతి యాదవ్, కె దేవేందర్, బీరప్ప, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## గురు పౌర్ణమి సందర్భంగా గురుబ్రహ్మ సతీష్ నాయర్ గురుస్వామికీ ఘన నివాళులు అర్పించిన ఊమ్లా నాయక్

శంషాబాద్,జూలై 21 (ప్రభాత ఉదయం) గురు పౌర్ణమి పురస్కరించుకొని పాల మాకుల గ్రామంలో ప్రముఖ అయ్యప్ప భక్తులు తమ గురువుకు నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రాంతాల్లో అనేకమందిని ఆధ్యాత్మికం వైపు నడిపిస్తూ అయ్యప్ప పూజలను చేస్తూ గురుబ్రహ్మగ ప్రసిద్ధిగాంచిన సతీష్ నాయర్ శిష్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి గురు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. తదనంతరం అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్. రంగారెడ్డి జిల్లా లంబాడ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ ఉమ్ల నాయక్. గుడాల కృష్ణ గౌడ్. వీరమల్లేష్. నిరంజన్ తదితరులు పాల్గొన్నారులు.



పాఠశాల వరండాలో మందు సీసాలు

## మందు బాబులకు అడ్డగా సరస్వతి నిలయాలు

**పాఠశాలలో మంది సేవించే వారిపై చర్యలు తీసుకోవాలి.. విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 21(ప్రభాత ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు అసాంఘిక కార్యకలపాలకు నిలయాలుగా మారాయి. దేవాలయం లాంటి ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు రాత్రి వేళల్లో మందు బాబులు మద్యం సేవించి, బాటిల్స్‌ను పగలగొట్టి పాఠశాలను తాగుబోతులకు అడ్డాగా మారుస్తున్నారని గ్రామస్తులు, విద్యార్థులు ఆరోపిస్తున్నారు. కొందరు మందుబాబుల నిర్వాకంతో సరస్వతి నిలయం కాస్తా నిషాలయంగా మారింది. కొన్ని సందర్భాల్లో కిటికీలను, తలుపులను ధ్వంసం చేస్తున్నారు. ఎవ్వరూ పట్టించుకోకపోవటం వల్ల మందుల బాబులదే ఇష్టారాజ్యంగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమిక, జెడ్పీహెచ్ ఎస్ స్కూళ్లకు ప్రహారీ గోడలు నిర్మించకపోవడం, పర్యవేక్షణ లేకపోవడంతో రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు పాఠశాలలో మద్యం సేవించడం, గదులలో పేకాట ఆడుకోవడం ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ప్రహారీ గోడలు లేక పశువులు హాయిగా సంచరిస్తూ శుభ్రతను పాడుచేస్తున్నా పట్టించుకునే నాథుడు లేడు. బహిరంగ మూత్ర విసర్జన, గ్రామస్థులు వంటలు చేసుకోవడం లేదా సామాన్లు భద్ర పరచడం, నేతల రచ్చబండ కార్యక్రమాలు ఇక్కడి బడుల్లో సర్వసాధారణమైనట్లు పలువురు ఆరోపిస్తున్నారు.కేటిదొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన కొందరు బాబులు మద్యం సేవించి అక్కడే ఖాళీ సీసాలను అక్కడే వదిలేసి వెళ్లడంతో పాఠశాల ప్రాంగణం అంతా ఖాళీ సీసాల పెంకులతో నిండిపోయింది. వడ్డేపల్లి మండల పరిధిలోని తనగల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో మందుబాబులు మద్యం సేవించి ఖాళీ సీసలు అక్కడే పారవేశారు. చేసేది లేక ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభ్రం చేసుకోవడం జరిగింది. ఇలా జిల్లాలో అనేక ప్రభుత్వ పాఠశాలలో తరుచూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇదిలా ఉండగా ప్రభుత్వ పాఠశాలలకు రాత్రివేళల్లో కాపలాదారులు, సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.దీనిపై కేటిదొడ్డి ఎంఈఓ సురేష్ ను వివరణ కోరగా.... గ్రామానికి దూరంగా ఉన్న పాఠశాలలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం దురదృష్టకరం. ప్రధానోపాధ్యాయులు కూడా సమస్యలను గ్రామస్తుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. పోలీసు అధికారుల సహాయంతో పాఠశాలలో మద్యం సేవించిన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు.





కాలనీవాసులతో కలిసి మొక్కలు నాటుతున్న ప్రేమగౌడ్

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

**మేయర్ మద్దెల శ్రీలత ప్రేమ గౌడ్ .. పచ్చదనంతో భవిష్యత్ తరాలకు సంపూర్ణ ఆరోగ్యం**

బండ్లగూడ, జూలై21(ప్రభాత ఉదయం) సమాజంలోని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించడానికి భాగస్వాములు కావాలని బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మద్దెల శ్రీలత ప్రేమ్ గౌడ్ ప్రజలను కోరారు. ఆదివారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భవాని కాలనీలో కాలనీవాసులకు ఇంటింటికి మొక్కలు అందజేసి వృక్షాలుగా పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు స్వీకరించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా మేయర్ శ్రీలత మాట్లాడుతూ... లత మాట్లాడుతూ... నగరాల్లో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించడానికి మొక్కలు పెంచడం ఎంతో అవసరం అన్నారు. మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించి చెట్లుగా పెంచాల్సిన బాధ్యత కూడా సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భవాని కాలనీ ప్రెసిడెంట్ అశోక్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శైలజా జ్ఞానేష్, జనరల్ సెక్రెటరీ వెంకటేష్, ట్రెజరర్ నాగేశ్వర్ రెడ్డి కమిటీ సభ్యులు చక్రధర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, రాజ్ కుమార్, కిరణ్ బుడ్డి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా కాలనీ పెద్దలు, మహిళలు, కాలనీ యువకులు మరియు చిన్నపిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎస్సై శ్రీనివాస్ రావు

## కాలుష్య రహిత సమాజం కోసం భాగస్వాములు కావాలి: ఎస్సై శ్రీనివాస్ రావు

**కేటి దొడ్డి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన ఎస్సై**

గద్వాల(కేటీ దొడ్డి)జూలై21(ప్రభాత ఉదయం) మొక్కలు నాటి కాలుష్యరహిత సమాజానికి భాగస్వాములు కావాలని కేటీ దొడ్డి మండల సబ్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ రావు తెలిపారు.ఆదివారం ఇందిరా వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై శ్రీనివాస్ రావు , తన సిబంది తో కలిసి 100 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మొక్కల నాటడం వలన భవిష్యత్ తరాలకు సంపూర్ణ ఆరోగ్యం అందించిన వారం అవుతామన్నారు.మొక్కలు నాటడంతో భారీ ఉష్ణోగ్రతలను నియంత్రించవచ్చుని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రగతికి మెట్లు వేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ తిమ్మప్ప, కానిస్టేబుల్ ఎం శ్రీనివాస్, మహేష్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



అమ్మవారితో పూజలు చేస్తున్న మాజీ మంత్రి సబితా రెడ్డి

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి: మాజీ మంత్రి సబితా రెడ్డి

**నియోజకవర్గంలో జరిగిన బోనాల ఉత్సవాలలో పాల్గొన్న సబితా రెడ్డి**

మహేశ్వరం, జూలై21(ప్రభాత ఉదయం) మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిరాల, మాంఖాల్, ఇమాంగూడ, మహేశ్వరం గ్రామాలలో ఆషాడ మాసం బోనాల ఉత్సవాలలో భాగంగా మహాంఖాళమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. ఈఉత్సవాలకు మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. గురు పౌర్ణమి సందర్భంగా కొంగర కలాన్ లోని శ్రీ శిరిడీ సాయిబాబా ఆలయం లో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## జూరాల ప్రాజెక్టుకు పోటెత్తిన వరద.. 22 గేట్లు ఎత్తివేత



డ్యాం పై సందర్శకులు సందడి



నదిలో సందర్శకులు



చేపల రుచికరమైన వంటకాలు

**ఎగువ నుంచి 1.11 లక్షల నీరు రాక**

**22 గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల**

**శ్రీశైలానికి పరుగులు తీస్తున్న కృష్ణమ్మ**

**సందర్శకుల తాకిడితో కిక్కిరిసిన జూరాల**

**చేపలకు భళే గిరాకి**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 21(ప్రభాత ఉదయం)కృష్ణా బేసిన్‌లో కురుస్తున్న భారీ వర్షాలతో కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తుతున్నది. దీంతో కర్ణాటకు జలాశయాల నుంచి భారీగా వరద నీరు జూరాల జలాశయానికి వచ్చి చేరుతుండటంతో జూరాల వద్ద కృష్ణమ్మ జలసందడి చేస్తోంది. ఆదివారం సాయంత్రం కర్ణాటక లోని ఆల్మట్టికి ఇన్‌ఫ్లో 1,25,000 క్యూసెక్కులు ఉండగా అవుట్‌ఫ్లో 1,45,750 క్యూసెక్కులుగా నమోదైంది. ఆల్మట్టి సామర్థ్యం 129.72 టీఎంసీలు ఉండగా.. ప్రస్తుతం 91.90 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. నారాయణపూర్ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 1,25,000 క్యూసెక్కులు ఉండగా.. 25 గేట్లు తెరవగా.. అవుట్‌ఫ్లో 1,45,750 క్యూసెక్కులు నమోదైంది. నారాయణపూర్ సామర్థ్యం 33.313 టీఎంసీలకుగానూ 28.820 టీఎంసీలు నిల్వ ఉన్నాయి.

### కర్ణాటక జలాశయాల నుంచి

జూరాలకు 1,11,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా జూరాల 22 గేట్ల తెరచి దిగువకు 84,238 క్యూసెక్కులు వదిలారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6.805 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. విద్యుత్ ఉత్పత్తికి 30,407 క్యూసెక్కులు వినియోగిస్తున్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతలకు 1,500 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్-1కు 1,300 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 870, కుడి కాలువకు 596 క్యూసెక్కులు, సమాంతర కాలువకు 300 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం జూరాల నుంచి 1,19,253 క్యూసెక్కులు వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా మరో వారం రోజుల పాటు వరద ప్రవాహం ఇలాగే కొనసాగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

### సందర్శకుల తాకిడి....

జూరాల ప్రాజెక్టుకు పర్యాటకుల శోభ సంతరించుకుంది. ప్రాజెక్టుకు ఎక్కడ చూసినా పర్యాటకులే కనిపించారు. ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వస్తుండటంతో జలకళను సంతరించుకుంది. జూరాల గేట్లు ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేయడంతో కృష్ణమ్మ అందలాను తిలికించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివచ్చారు. దీంతో ఆదివారం సెలవు దినం కావడంతో పర్యాటకులు ప్రాజెక్టుకు వచ్చి సందడి చేస్తున్నారు. కొందరు జూరాల అందాలను తమ సెల్ ఫోన్ లో బందించారు. కొందరు నీటి అంచునకు వెళ్లి సెల్ఫీల మోజులో పడారు. జూరాల ప్రాజెక్టు పరిసరాలలో సందర్శకుల తాకిడి పెరిగి వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పర్యాటకులు డ్యాం పై నే తమ వాహనాలు నిలిపివేయడంతో కిల్లో మీటర్ మేర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. అమరచింత, ధరూర్ పోలీసులు జూరాల పై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.



పోలీసుల భద్రత పర్యవేక్షణ

### చేపలకు భలే గిరాకీ...

జూరాలకు వస్తున్న వరదను తిలకించేందుకు వచ్చే సందర్శకుల తాకిడి జూరాల చేపల విక్రయదారులకు పంట పండించింది. అదివారం చేపలు రికార్డు స్థాయిలో అమ్ముడుపోవడంతో పాటు ధరలు కూడ విపరీతంగా పెంచారు. మిగతా సమయంలో రూ.120కు లభించే చేపలు ఆదివారం రూ.300 నుంచి రూ.400 వరకు విక్రయించారు. అదేవిధంగా జూరాల చుట్టుపక్కల చేపల పులుసు, ఫ్రై దుకాణాలు కిక్కిరిసి పోవడంతో కొందరు వెనుదిరిగి పోయారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులు ధరలను లెక్కచేయకుండా ఆరగించి వెళ్లారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.